బతుకమ్మ

16 ఏప్రిల్ 2026 శనివారం

ధాన్యం సేకరణలో అగ్రస్థానంలో నిజామాబాద్ జిల్లా

రికార్డు స్థాయిలో 5.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

61,442 మంది రైతులకు రూ. 1162.18 కోట్ల బిల్లుల చెల్లింపులు

కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :యాసంగి-2026 సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 5.68 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు వరి ధాన్యం సేకరణ పూర్తి చేశామని వివరించారు. కేవలం ఐదు శాతం మేరకు మిగిలి ఉన్న మరో 32,797 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సైతం వేగవంతంగా వారం రోజుల్లోపు కొనుగోళ్ళు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరుపుతున్నామని తెలిపారు.
ఈ సీజన్ లో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం కాగా, 95 శాతం ధాన్యం సేకరణ పూర్తి చేశామని తెలిపారు. సేకరించిన ధాన్యం విలువ రూ. 1358.20 కోట్లు కాగా, అందులో 61,442 మంది రైతులకు వారి ఖాతాలలో రూ. 1162.18 కోట్ల బిల్లుల చెల్లింపులు పూర్తయ్యాయని కలెక్టర్ వివరించారు. ట్యాబ్ ఎంట్రీలలో నిజామాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో ఉందని, కేవలం మరో 9శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తికావాల్సి ఉందన్నారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా వేగవంతంగా రైస్ మిల్లులకు చేరవేసే విషయంలోనూ నిజామాబాద్ జిల్లా అగ్రభాగాన ఉందని, మిల్లర్ల నుండి 96శాతం మేర ఎక్ నాలెడ్జ్ మెంట్ పూర్తయ్యిందని వివరించారు. ఎక్కడ కూడా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ కోసం సరిపడా హమాలీలు, వెంటదివెంట ధాన్యం రవాణా కోసం తగిన సంఖ్యలో లారీలను సమకూర్చడం జరిగిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, బతుకమ్మ: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు, త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఓ ఆర్టీ నం 679 జారీ చేసింది. ఉద్యమంలో కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించను న్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Committee to identify the "Telangana Udyamakarulu" and to make appropriate recommendations to recognize and honour their contributions and sacrifices – Constituted - Orders – Issued.

GENERAL ADMINISTRATION (CABINET) DEPARTMENT

G.O.Rt.No.679 Dated:15.05.2026

****

ORDER

The Telangana State was formed after a prolonged, multi-phase agitation. Some activists were martyred during the movement, while few others suffered physical impairment. Many were implicated in cases and incarcerated. There has been a longstanding demand to acknowledge and honour the contributions of 'Telangana Udyamakarulu' involved in various phases of the movement.

2. In order to identify the 'Telangana Udyamakarulu' and make appropriate recommendations to recognize and honour their contributions and sacrifices, a Committee with the following composition is hereby constituted:

1. Dr.K.Keshava Rao, Advisor to Govt., (Public Relations & Education) - Chairman
2. Sri Ponnam Prabhakar, Hon'ble Minister for Transport & BC Welfare - Member
3. Prof. M.Kodandaram, MLC - Member
4. Sri Addanki Dayakar, MLC & Whip - Member
5. Sri S.Ramulu Naik, Ex-MLC - Member
6. Sri Mothe Shoban Reddy - Member

3. The Secretary to Government (Poll.), General Administration Department shall be the Convenor of the Committee.

4. The terms of reference of the committee are as follows:

i. To evolve and establish criteria for identification of "Telangana Udyamakarulu".
ii. To identify and prepare the list of "Telangana Udyamakarulu" as per the evolved criteria.
iii. To make recommendations regarding the nature of recognitions/honours/courtesies/facilities to be extended to the said "Telangana Udyamakarulu".

5. The Committee shall call officers, call for information, hold meetings for this purpose. The Committee can also call such other persons/officers deemed fit for conducting its proceedings.

6. The Committee shall submit its report / recommendations to the Government expeditiously.

7. All the officers / Secretaries shall extend necessary cooperation as required by the Committee.

8. General Administration Department is requested to take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

K. RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Hon'ble Chief Minister.
The Hon'ble Chairman and Members concerned.
The Hon'ble Deputy Chief Minister and all other Hon'ble Ministers.
The Vice-Chairman, Planning Board.
The Secretary to Government (Poll.), General Administration Department.

(P.T.O)

గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు ప్రభుత్వమే చెల్లించాలి

ఏర్గట్ల, బతుకమ్మ :గతంలో మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ప్రభుత్వమే చెల్లించాలని దొశీచంద, తాళ్లరాంపూర్, భట్టాపూర్, ఏర్గట్ల గ్రామ సర్పంచ్ లు ఏర్గట్ల ఎంపీఓ శివ చరణ్ ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధుల నుండి పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడం వలన జిపి లో నిధులు లేక ప్రజా సమస్యలు తీర్చడంలో సర్పంచ్ లుగా మాకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో మాదిరిగా గ్రామపంచాయతీ కార్మికుల జీతాలను ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ల రాంపూర్ సర్పంచ్ బెజ్జారపు పావని భానుచందర్, దొంచంద సర్పంచ్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి, ఏర్గట్ల సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, బట్టపూర్ సర్పంచ్ భూషణ వేణి ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిహామీని అమలు చేయని జిల్లా కాంగ్రెస్ అగ్ర నేతలు రాజీనామా చేయాలి. . .

బీజేపీ జిల్లా అధ్యక్షుడు, దినేష్ కులాచారీ

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ:మున్సిపల్ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందూర్ జిల్లాకు స్వయంగా హామీఇచ్చిన ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ ఆర్), బైపాస్ రోడ్ మంజూరు లో కాంగ్రెస్ ప్రభుత్వంఘోరంగా విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి తీవ్ర స్థాయిలో విమర్శలుగుప్పించారు. పీసీసీ అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధానసలహదారుగా సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యేగా భూపతి రెడ్డి ఉన్నప్పటికి సీఎంహామీల అమలులో పూర్తిగా విఫలమయ్యారని , దానికి నైతిక బాధ్యత వహిస్తూ వారు వెంటనే తమపదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా బీజేపి కార్యాలయంలో దినేష్కులచారీ మాట్లాడుతూ.. జిల్లా ప్రజల సంక్షేమఅభివృద్ధి పనులు మంజూరు, నిధులు తీసుకురా లేకపోతే వారు పదవిలో ఉండి ఏం చేస్తున్నారు,ప్రజలకు ఇచ్చిన హామీలనునిలబెట్టుకోని నాయకులకు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్నాయకులకు జిల్లా అభివృద్ధి పై మాత్రం శ్రద్ధ లేదని, తమ సొంత పార్టీ కార్యాలయం కోసం నగర నడిబొడ్డునస్థలాన్ని కేటాయించుకుని వారు, ప్రజలకు ఉపయోగపడే బస్టాండ్ కొరకు మాత్రంస్థలాన్ని గుర్తించలేకపోయారు అని ధ్వజమెత్తారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెంటనే ముఖ్యమంత్రితో మాట్లాడి ఓఆర్ఆర్ మంజూరు కొరకుపోరాడాలని, లేకపోతే ఇందూరుకు రింగ్ రోడ్ రాకపోవడానికి ఆయన కారణమంటూ చరిత్ర హీనులు గామిగి లిపోతారని హెచ్చరించారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించకపోతేజిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి నేతృత్వంలోఆందోళన చేపడతామని దినేష్ పటేల్ కులాచారి హెచ్చరించారు. మీ వాటాల కోసంజిల్లా భవిష్యత్తును తాకట్టు పెడతా రా...... బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డిసీఎం రేవంత్రెడ్డి, మహే ష్ కుమార్ గౌడ్ ల మధ్య కమిషన్ల బేరసారాలు కుదరక ఇందూర్ ఓఆర్ ఆర్ ఫైలును పక్కన పడేశారా? మీ వాటాల కోసం జిల్లా భవిష్యత్తును తాక ట్టుపెడతారా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డినిలదీశారు..ఈ సమావేశంలో స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలోమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన జిల్లాకు ఓఆర్ఆర్ తెచ్చుకోగలిగినప్పుడు, మహేష్ కుమా ర్ గౌడ్‌కు ఆ దమ్ము లేదా అనిప్రశ్నించారు. రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్ని కల సమయంలో సీఎం రేవంత్ రెడ్డిఇందూరు గడ్డపై ఇచ్చిన హామీని నిలబె ట్టుకోలేక పోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూకాంగ్రెస్ కార్పొరేటర్లు, మేయర్ తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలనిడిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన కార్లక్ష్మి నారాయణ, నాగోల్ల లక్ష్మి నారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, రూర ల్ కన్వీనర్పద్మారెడ్డి, కార్పొరేటర్లు మల్కాయ్ మహేందర్, ఎర్రం సుధీర్, మల్లేష్ యాదవ్, బొబ్బిలి వేణుగోపాల్, శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, కార్యాల య కార్యదర్శి బద్దం కిషన్, బీజేవైఎం జిల్లాప్రధాన కార్యదర్శి అమందు విజయ్ కృష్ణ, బీజేపీ నాయకులు భూపతి, ఆనంద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుల

మూడవ రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవి కుమార్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు మూడవ రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయనీ జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ తెలియజేశారు. ఉదయం మొదటి సంవత్సరం, మధ్యాహ్నం రెండవ సంవత్సర మ్యాథ్స్, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగాయని తెలియజేశారు. మొదటి సంవత్సరం 8,494 మంది విద్యార్థులకు గాను 8,072 మంది విద్యార్థులు హాజరయ్యారని, 422 మంది గైర్హాజర్ అయ్యారని తెలియజేశారు. రెండవ సంవత్సరం విద్యార్థులు 3,127 మంది విద్యార్థులకు గాను 2,985 మంది విద్యార్థులు హాజరయ్యారని, 142 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలకు గాను ఉదయం 36, మధ్యాహ్నం 36 పరీక్ష కేంద్రాలను శుక్రవారం జిల్లా ఇంటర్ విద్య కన్వీనర్ గా తనతో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు, సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లు మొత్తం తనిఖీ చేసి పర్యవేక్షించామని తెలియజేశారు.

యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

లింగంపేట్, బతుకమ్మ :మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రామస్వామి సూచించారు. "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" లో భాగంగా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "విద్య వారోత్సవాలలో" భాగంగా శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి రామస్వామి తాడ్వాయి మండల కేంద్రంలోని లైబ్రరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పుస్తకం 100 మంది స్నేహితులతో సమానమన్నారు. పుస్తక పఠనం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, సహనం వస్తుందని తెలియజేశారు. లైబ్రరీలు విజ్ఞానానికి గుండెకాయ వంటిదని వెల్లడించారు. యువత సమయాన్ని వృథా చేయకుండా లైబ్రరీలలో గడపాలని సూచించారు. గ్రంథాలయాల్లో ఉన్న పుస్తకాలను పఠనం చేయడం వల్ల పోటీ పరీక్షలకు సిద్ధం కావచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, లైబ్రేరియన్ రాజలింగం, మాజీ సర్పంచ్ సంజీవ్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

కిషోర బాలికల కోసమే స్నేహా సంఘాలు

వేల్పూర్, బతుకమ్మ :13 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాల లోపు వయసు ఉన్న ప్రతి ఒక్క కిశోర బాలిక రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న స్నేహ సంఘాల్లో తప్పనిసరిగా చేరాలని వేల్పూర్ మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సరోజినీ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్నేహ సంఘాల సభ్యుల సమావేశంలో కిషోర బాలికలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం కిశోరా బాలికలకు రక్షణ, పౌష్టికాహారం,సాధికారత వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కల్పించే లక్ష్యంతో పాటు భవిష్యత్తు పై తగిన సహకారం అందించే ఉద్దేశంతో ప్రత్యేకంగా కిశోరా బాలికలతో స్నేహ స్వయం సహాయక సంఘాలను ఐకెపి ద్వారా ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా జూన్ 10వ తేదీ వరకు ప్రత్యేక సమ్మర్ క్యాంపు సమావేశాలు నిర్వహిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివోఏ కవిత, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు

బాన్సువాడ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక

బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కోఆప్షన్ సభ్యుల ఎన్నిక జరిగింది. ఈ ఎన్నిక ఇన్ చార్జ్ మున్సిపల్ కమిషనర్ హాయ్యుమ్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయ బాలరాజ్ ఆధ్వర్యంలో ఎన్నిక ప్రక్రియ సాగింది. నామినేషన్ లు వేసిన నలుగురు కాంగ్రెస్ సభ్యుల్లో ముగ్గురు ఏకగ్రీవంగా, ఒకరు ఓటింగ్ ద్వారా ఎన్నికయ్యారు. కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా కాసుల రోహిత్, ఖమర్ సుల్తానా గౌస్, ఉల్లవ్వ, ఓటింగ్ ద్వారా మొహమ్మద్ మజీద్ ముజ్జు ఎన్నికయ్యారు. మైనారిటీ కోటాలో కాంగ్రెస్ తరఫున మొహమ్మద్ మజీద్ ముజ్జు నామినేషన్ వేయగా, బీజేపీ నాయకుడు రాజాసింగ్ పోటీ చేయడంతో ఎన్నిక నిర్వహించాల్సి వచ్చింది. ఈ సందర్భంగా జరిగిన ఓటింగ్ లో కాంగ్రెస్ కు చెందిన 11 మంది, ఎంఐఎం నుంచి ఒకరు, బీఆర్ఎస్ నుంచి ఒకరు మద్దతు పలికారు. దీంతో 13 ఓట్లతో ముజ్జు విజయం సాధించారు. నూతనంగా ఎన్నికైన వారిని కాంగ్రెస్ నాయకులు సన్మానించారు